APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 104 | సెప్టెంబర్ 01 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## పెట్రోల్‌లో ఇథనాల్ శాతం వెల్లడించాలని పిటిషన్.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..

పెట్రోల్ బంకుల్లో విక్రయించే ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తప్పనిసరిగా వెల్లడించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు స్వీకరించలేదు. అయితే ఈ అంశంపై పిటిషనర్ సంబంధిత హైకోర్టును, సమర్థ అధికారిని ఆశ్రయించవచ్చని తెలిపింది. అడ్వొకేట్ నరేంద్ర కుమార్ గోస్వామి ఈ పిటిషన్ దాఖలు చేశారు పెట్రోల్ బంకుల్లోని డిస్పెన్సింగ్ నాజిల్స్‌పై పెట్రోల్‌లో కలిపిన ఇథనాల్ శాతాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని ఈ పిటిషన్‌లో నరేంద్ర కోరారు. వినియోగదారులకు ఇచ్చే పెట్రోల్ బిల్లులు, రసీదులపై కూడా ఇథనాల్ శాతాన్ని ముద్రించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేస్తున్న ఇంధనంలో అసలు ఏమి ఉందో తెలుసుకునే హక్కు కలిగి ఉన్నారని పిటిషనర్ వాదించారు. అయితే ఈ పిటిషన్ ప్రభుత్వ ఈ20 విధానాన్ని వ్యతిరేకించేది కాదని, కేవలం ఇంధనంపై పారదర్శకత, వినియోగదారుల అవగాహన కోసమేనని తెలిపారు ఈ20 పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్ ఉంటుంది దిగుమతి చేసుకునే ముడి చమురుపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడం, ఉద్గారాలను తగ్గించడం, దేశీయంగా ఉత్పత్తి చేసే బయోఫ్యూయల్స్ వినియోగాన్ని పెంచడం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు.

## ఆర్మేనియా ప్రధాని పషిన్యాన్‌తో ప్రధాని మోదీ భేటీ

బిష్కెక్ (కిర్గిజిస్థాన్) : కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (రాజా) సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. చరిత్రాత్మకంగా ఇరు దేశాల మధ్య ఉన్న దృఢమైన అనుబంధాన్ని, స్నేహపూర్వక సంబంధాలను ఈ భేటీ మరింత బలోపేతం చేసింది. భారత్–ఆర్మేనియా సంబంధాలలో రక్షణ సహకారం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగంగా మారింది. 2020లో స్వదేశీ సాంకేతికతతో తయారైన 'స్వాతి' వెపన్ లొకేటింగ్ రాడార్ కొనుగోలుతో మొదలైన ఈ భాగస్వామ్యం, ఆ తర్వాత వేగంగా పుంజుకుంది. ఆర్మేనియా.. భారత్ నుంచి పినాక మల్టీ–బ్యారెల్ రాకెట్ లాంచర్ వ్యవస్థలు, ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఏటీఏజీఎస్ ఆర్టిలరీ తుపాకులు, ఎమ్ఎఆర్జీ 155ఎఎ సెల్ఫ్–ప్రొపెల్డ్ హోవిట్జర్లు, ఎఎల్ఎస్–51 డ్రోన్లు ఇంకా జెన్ యాంటీ–డ్రోన్ వ్యవస్థల వంటి అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేస్తోంది.

# మోడీకి పాతికేళ్ళు...కమలం పరవళ్ళు

నరేంద్ర మోడీకి వయసు ఏడున్నర పదులు కదా. ఆయనకు పాతికేళ్ళు ఏమిటి అని ఆశ్చర్యపోనవసరం లేదు. మోడీ అధికార పీఠం ఎక్కిన తరువాత నుంచి ఈ రోజు దాకా చూస్తే ఆయన వయసు పాతికేళ్ళు అన్న మాట. అందులో ముఖ్యమంత్రిగా పదమూడేళ్ళ కాలం ఉంటే ప్రధానిగా పన్నెండేళ్ల కాలం ఉంది. దాంతో ఇపుడు బీజేపీ ఈ అంశం మీద జనంలోకి వెళ్తోంది. ప్రధాని మోదీ రాజకీయ జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా సేవ సంకల్ప ఉత్సవ్ పేరుతో సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చెప్పారు. అందులో భాగంగా ఏపీలో కూడా ప్రతీ చోటా కార్యక్రమాలు నిర్వహిస్తామని అంటున్నారు. ఇదిలా ఉంటే నరేంద్ర మోడీ అనూహ్యంగా గుజరాత్ ముఖ్యమంత్రి అయిన సంగతి తెలిసిందే. ఆయన గుజరాత్ రాష్ట్ర బీజేపీలో ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. బీజేపీ ప్రభుత్వాలు అక్కడ 1996 నుంచి ఏర్పడుతూ వచ్చాయి. మొదట కేశూ భాయ్ పటేల్ ప్రభుత్వం ఏర్పడింది. మధ్యలో అది కూలి కాంగ్రెస్ మద్దతుతో వేరే ప్రభుత్వం వచ్చింది. మళ్లీ బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. ఇలా కొంత అస్థిరత్వంతోనే పాలన సాగుతున్న దశలో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఇంకా ఏడాది కాలం ఉన్న తరుణంలో బీజేపీ జాతీయ నాయకత్వం వారూ వీరూ ఎందుకు గుజరాత్ రాష్ట్రంలో పార్టీ కీలక నేత నరేంద్ర మోడీ ఉన్నారు కదా అని ఆయనకే పగ్గాలు అప్పగించింది. ాశ్రీంశీ =ముఃస – అత్యంత వేగంగా అంబులెన్స్ సేవలు.. క్వాంటం టెక్నాలజీతో సరికొత్త మార్పులు! అప్పటిదాకా తెర వెనక ఉండి ప్రభుత్వాన్ని కాసుకుని వచ్చిన మోడీ ఒక్కసారిగా గుజరాత్ లాంటి సంపన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిపోయారు. అప్పటికి ఆయన చట్ట సభలో సభ్యుడు కాదు. అలా నరేంద్ర మోడీ 2001 అక్టోబర్ 7న మొదటిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2002 ఫిబ్రవరిలో రాజ్‌కోట్–2 నియోజకవర్గం ఉపఎన్నికలో గెలిచి తొలిసారి శాసనసభలోకి అడుగుపెట్టారు. 2002 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం సాధించి పూర్తి స్థాయి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ విధంగా చూస్తే మోడీ పాతికేళ్ళ అధికార రాజకీయం పూర్తి అయినట్లు అవుతుంది. ఇక మోడీ ప్రధానిగా సైతం అనూహ్యంగానే అయిపోయారు. దాని కంటే ముందు 2013లో ఆయన ప్రధాని అభ్యర్ధిగా అయ్యారు. మోదీ దేశ ప్రధాని కావడం వెనుక 2013లో జరిగిన పరిణామాలు చాలా కీలకమైనవి. బిజెపిలో అప్పట్లో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ జాతీయ రాజకీయాలు వాసనే తెలియని ఆయనను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం ఒక సంచలన నిర్ణయం. 2013 జూన్‌లో గోవాలో జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశంలో మోదీని లోక్‌సభ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఈ నిర్ణయంతో అప్పట్లో పార్టీ అగ్రనేత ఎల్కె అద్వానీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి తన పార్టీ పదవులకు రాజీనామా చేశారు. అయితే బుజ్జగింపుల తరువాత వెనక్కి తీసుకున్నారు. ఇక అదే ఏడాది సెప్టెంబర్ 13 బిజెపి పార్లమెంటరీ బోర్డు మోదీని అధికారికంగా 2014 లోక్‌సభ ఎన్నికల ప్రధాని అభ్యర్థిగా ప్రకటించింది.



అప్పటికే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన అభివృద్ధి గుజరాత్ మోడల్ ప్రచారం ఆయనకు దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ తెచ్చిపెట్టాయి. 2014 మే నెలలో జరిగిన ఎన్నికలలో బిజెపి సొంతంగా 282 సీట్ల స్పష్టమైన మెజారిటీ సాధించి 2014 మే 26 న మోదీ మొదటిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇలా చూస్తే మోడీ ప్రధానిగా పన్నెండేళ్ళు పూర్తి చేశారు అన్న మాట. ఇపుడు మోడీ విజయాలు రికార్డులతో బీజేపీ మరోసారి జనంలోకి వెళ్లబోతోంది. క్రేజ్ తగ్గుతోందా : ఇదిలా ఉంటే ఇపుడే దేశవ్యాప్తంగా ఈ ప్రచారం ఎందుకు అంటే ఉత్తరాదిన వివిధ అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు ఉన్నాయి. అదే సమయంలో దేశంలో బీజేపీ గ్రాఫ్ తగ్గుతోంది. విపక్షం పుంజుకుంటోంది. మోడీ ఇమేజ్ కి సైతం ఇబ్బంది కలిగించే సంఘటనలు విద్యార్థి ఉద్యమాలు రూపంలో జరిగి ఏకంగా కేంద్ర మంత్రి ఒకరు రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో మరోసారి మోడీకి పాతికేళ్ళు అంటూ బీజేపీ ఆయన క్రేజ్ ని పెంచాలని చూస్తోంది అని అంటున్నారు. అయితే ఇవెంత వరకూ వర్కౌట్ అవుతాయో తెలియదు కానీ విపక్షం అయితే మోడీని బీజేపీని అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లోనూ ఓడిస్తామని అంటోంది.

# నేపాల్‌లో వరద బీభత్సం..

## చుట్టూ విధ్వంసం.. ఆ ఒక్క ఇల్లు మాత్రం చెక్కుచెదరలేదు.. కారణమేంటంటే?



నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు.. ఆకస్మిక వరద ప్రవాహాలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా వచ్చిన నీటితో పాటు బురద, రాళ్లు, చెట్లు కొట్టుకురావడంతో పలు ప్రాంతాల్లో ఇళ్లు, రహదారులు, విద్యుత్ సంబంధిత మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విధ్వంసానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అయితే ఈ వీడియోల్లో ఒక ఇల్లు మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. చుట్టుపక్కల నిర్మాణాలు దెబ్బతిన్నప్పటికీ.. ఆ ఇల్లు మాత్రం వరద ప్రవాహాన్ని తట్టుకుని చెక్కుచెదరకుండా నిలబడింది. భారీ వరద.. అయినా కదలని ఇల్లు సాధారణంగా భారీ వరదలు వచ్చినప్పుడు నీటి వేగానికి ఇళ్లు, గోడలు, చెట్లు సైతం కొట్టుకుపోయే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వరద నీటితో పాటు పెద్ద బండరాళ్లు, చెట్లు, మట్టి కొట్టుకువస్తే నిర్మాణాలపై మరింత ఒత్తిడి పడుతుంది. నేపాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపించింది. అయితే వైరల్‌గా మారిన దృశ్యాల్లో ఒక ఇంటిపై మాత్రం వరద ప్రభావం చాలా తక్కువగా కనిపిస్తోంది. దీంతో ఈ ఇల్లు ఇంతటి ఉద్ధృతమైన వరదను ఎలా తట్టుకుంది? అసలు దీని నిర్మాణంలో ఏదైనా ప్రత్యేకత ఉందా? అనే ప్రశ్నలు నెటిజన్లలో చర్చకు దారితీశాయి. ఇంజినీరింగ్ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. ఒక భవనం వరదను తట్టుకోవడంలో దాని నిర్మాణ పద్ధతి, ఫౌండేషన్, నేల స్వభావం, నిర్మాణ సామగ్రి, వరద ప్రవాహం దిశ వంటి అనేక అంశాలు కీలకంగా ఉంటాయి. వైరల్ వీడియోలో కనిపిస్తున్న ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తే బలమైన కాంక్రీట్ ఫ్రేమ్ ఉండటం, ఇనుప రాడ్లను తగిన విధంగా ఉపయోగించడం వంటి అంశాలు దాని స్థిరత్వానికి కారణమై ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ ఇల్లు కచ్చితంగా ఏ కారణంతో నిలబడిందో నిర్ధారించడం సాధ్యం కాదు. ఇంటి పునాది ఎంత లోతుగా ఉంది? నిర్మాణ సమయంలో ఏ గ్రేడ్ కాంక్రీట్, స్టీల్ ఉపయోగించారు? ఆ ప్రాంతంలోని నేల స్వభావం ఎలా గట్టిగా ఉండడం వల్లే నిలబడిందని అంటున్నారు. ఫౌండేషన్ కూడా కీలకమే వరదల సమయంలో నీటి ప్రవాహం భవనం చుట్టూ ఉన్న మట్టిని తొలగిస్తే పునాదులు బలహీనపడే అవకాశం ఉంటుంది. దీనినే సాధారణంగా మట్టి కొట్టుకుపోవడం లేదా స్కోరింగ్ అంటారు. బలమైన పునాది, సరైన నిర్మాణ రూపకల్పన ఉన్న భవనాలకు ఇలాంటి పరిస్థితుల్లో కొంత అదనపు స్థిరత్వం లభించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఆ ఇల్లు ఉన్న ప్రదేశంలో వరద నీటి వేగం ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువగా ఉండి ఉండొచ్చు. నేల స్వభావం కూడా భవనం నిలబడటంలో కీలక పాత్ర పోషించి ఉండవచ్చు. నెటిజన్ల ప్రశంసలు ఈ ఇంటికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రకృతి వైపరీత్యాలను పూర్తిగా అడ్డుకోవడం సాధ్యం కాకపోయినా.. నిర్మాణ నాణ్యత, సరైన ఇంజినీరింగ్ ప్రమాణాలు పాటించడం వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఈ ఒక్క ఘటనను ఆధారంగా చేసుకుని "ఇనుము, సిమెంట్ నాణ్యత వల్లే ఇల్లు వరదను తట్టుకుంది" అని ఖచ్చితంగా చెప్పడం సరికాదు. పూర్తి సాంకేతిక పరిశీలన తర్వాతే అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. అయినప్పటికీ ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, బలమైన పునాది, సరైన డిజైన్ ఎంత ముఖ్యమో ఈ వైరల్ దృశ్యం మరోసారి చర్చకు తెచ్చింది.

# 'మిషన్ సుదర్శన్ చక్ర'.. భారత్ కు రష్యా అదిరిపోయే ఆఫర్

## ఇక మన గగనతలం శత్రు భీకరం

భారత రక్షణ రంగంలో మరో భారీ అడుగు పడుతోంది. ఇప్పటికే భారత గగనతల రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న రష్యా తయారీ ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కు సంబంధించి మరిన్ని యూనిట్ల కొనుగోలుపై చర్చలు వేగం పుంజుకున్నాయి. భారత వైమానిక దళం అవసరాల కోసం అదనంగా ఐదు ఎస్–400 స్క్వాడ్రన్లను సమకూర్చుకునే ప్రక్రియలో భాగంగా రష్యా ప్రతిపాదనను ముందుకు తెచ్చినట్లు సమాచారం. ఈ మెగా డీల్ విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉండొచ్చని అంచనా. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దేశ గగనతల రక్షణ సామర్థ్యం మరింత పెరగనుంది. ఆపరేషన్ సింధూర్ తర్వాత మారిన లెక్కలు భారత్–పాకిస్థాన్ మధ్య ఇటీవల చోటుచేసుకున్న సైనిక ఉద్రిక్తతల్లో ఎస్–400 వ్యవస్థ ప్రాధాన్యం మరోసారి చర్చకు వచ్చింది. సుదూర ప్రాంతాల్లో ఉన్న వైమానిక లక్ష్యాలను గుర్తించి, వాటిని అడ్డుకునే సామర్థ్యం కారణంగా ఈ వ్యవస్థను భారత రక్షణ వ్యవస్థలో కీలక కవచంగా పరిగణిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్–400 పనితీరుపై భారత రక్షణ వర్గాల్లో ప్రశంసలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్–400కు సంబంధించి యుద్ధ సమయంలో ఏ లక్ష్యాన్ని ఎంత దూరంలో కూల్చింది, ఏ విమానాన్ని ఈ వ్యవస్థే కూల్చింది వంటి కొన్ని వాదనలను మిలటరీ రహస్యంగా ఉంచింది. అయితే నిపుణులు వీటిని ఇటీవల బహిర్గతం చేయడంతో భారత యుద్ధ సామర్థ్యం ప్రపంచానికి తెలిసివచ్చింది. ఇప్పటికే ఐదు స్క్వాడ్రన్లు.. ఇప్పుడు మరో ఐదు 2018లో భారత్–రష్యా మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా భారత్‌కు మొత్తం ఐదు ఎస్–400 స్క్వాడ్రన్లు రావాల్సి ఉంది. ఇప్పటికే నాలుగు స్క్వాడ్రన్లు అందుబాటులోకి రాగా చివరి స్క్వాడ్రన్ డెలివరీ కూడా పూర్తికానుంది. ఇప్పుడు మరో ఐదు స్క్వాడ్రన్లను కొనుగోలు చేసే ప్రతిపాదనకు ప్రాధాన్యం పెరిగింది. కొత్త వ్యవస్థలను ప్రధానంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దులకు అనుగుణంగా మోహరించడం ద్వారా భారత గగనతల రక్షణను బహుళస్థాయిలో బలోపేతం చేయాలన్నది వ్యూహాత్మక ఆలోచనగా కనిపిస్తోంది. ముఖ్యంగా చైనా వద్ద ఉన్న ఆధునిక యుద్ధ విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిస్సైళ్లు వంటి సవాళ్ల నేపథ్యంలో దీర్ఘశ్రేణి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ప్రాధాన్యం పెరిగింది. క్వాంటం టెక్నాలజీతో సరికొత్త మార్పులు! ఎస్–400తో పాటు స్వదేశీ కవచం భారత్ రష్యాపై మాత్రమే ఆధారపడకుండా స్వదేశీ రక్షణ సామర్థ్యాలను కూడా సమాంతరంగా అభివృద్ధి చేస్తోంది. ప్రాజెక్ట్ కుశలో భాగంగా లాంగ్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను అభివృద్ధి చేయడం ఈ వ్యూహంలో కీలక అంశం. భవిష్యత్తులో దేశ అవసరాలకు అనుగుణంగా స్వదేశీ వ్యవస్థలు అందుబాటులోకి వస్తే విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఎస్–400 కోసం అదనపు క్షిపణులను సమకూర్చుకోవడం ద్వారా ఇప్పటికే ఉన్న వ్యవస్థల ఆపరేషనల్ సామర్థ్యాన్ని కొనసాగించేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. అంటే ఒకవైపు తక్షణ రక్షణ అవసరాలను ఎస్–400 వంటి నిరూపిత వ్యవస్థలతో తీర్చుకుంటూనే, మరోవైపు దీర్ఘకాలికంగా దేశీయ సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడే వ్యూహాన్ని భారత్ అనుసరిస్తోంది. 'మిషన్ సుదర్శన్ చక్ర'కు



మరో అడుగు భారత గగనతల రక్షణను కేవలం సరిహద్దుల వద్దే కాకుండా దేశంలోని కీలక నగరాలు, సైనిక స్థావరాలు, వ్యూహాత్మక మౌలిక సదుపాయాల వరకు విస్తరించాలన్న ఆలోచన వేగం పుంజుకుంటోంది. ఎస్–400, స్వదేశీ ప్రాజెక్ట్ కుశతో పాటు ఇతర షార్ట్, మీడియం రేంజ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను కలిపి బహుళస్థాయి రక్షణ కవచాన్ని నిర్మించడమే దీని ప్రధాన లక్ష్యం. మొత్తంగా చూస్తే రూ.50 వేల కోట్ల స్థాయి ఎస్–400 ప్రతిపాదన కేవలం మరో ఆయుధ కొనుగోలు కాదు. చైనా–పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే గగనతల ముప్పులను దృష్టిలో పెట్టుకుని భారత్ తన ఎయిర్ డిఫెన్స్ ఆర్కిటెక్చర్‌ను మరింత విస్తృతం చేసే వ్యూహంలో ఇది ఒక కీలక భాగం. అయితే భారీ వ్యయంతో కూడిన ఈ కొనుగోలు విషయంలో సాంకేతిక బదిలీ, స్వదేశీకరణ, నిర్వహణ వ్యయం, భవిష్యత్ సరఫరా భద్రత వంటి అంశాలు కూడా నిర్ణయంలో కీలకం కానున్నాయి. ఎస్–400తో తక్షణ రక్షణ బలపడుతుండగా ప్రాజెక్ట్ కుశ వంటి స్వదేశీ కార్యక్రమాలు విజయవంతమైతే దీర్ఘకాలంలో భారత్‌కు మరింత స్వయం సమృద్ధి కలిగిన గగనతల రక్షణ వ్యవస్థ ఏర్పడే అవకాశం ఉంది.

# కదిలింది గోదావరి...

# ఉత్తరాంధ్ర దశ తిరిగింది !



గోదావరి ఎక్కడ. ఉత్తరాంధ్ర ఎక్కడ. కానీ అనుసంధానం చేస్తోంది కూటమి ప్రభుత్వం పోలవరం ఎడమ కాలువ నుంచి గోదావరి జలాలను ఉత్తరాంధ్ర కు తీసుకుని రావాలన్న భగీరథ ప్రయత్నం ఫలిస్తోంది. దానికి సుమూర్తం కూడా నిర్ణయం అయింది. సెప్టెంబర్ 2న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా గోదావరి జలాలు తరలిరానున్నాయి. అలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాతో పాటు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు అందుతున్న చారిత్రాత్మక ఘట్టాన్ని ఆ రోజు ఆవిష్కృతం చేయనుంది. ఇదిలా ఉంటే గోదావరి జలాలు తరలి వస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సెప్టెంబర్ 2న పాయకరావుపేటలో చంద్రబాబు చేతుల మీదుగా కూటమి ప్రభుత్వం జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించనుంది. సముద్రంలో వృధాగా కలిసిపోయే గోదావరి వరద నీటిని ఉత్తరాంధ్ర దారి మళ్ళించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం కింద ఆ ప్రాంత రైతాంగానికి ప్రజల అవసరాలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. దాంతో గోదావరి జలాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రజలకు కూడా సెప్టెంబర్ 2 గుర్తుండిపోయే పండుగగా మారుతోంది. ఇక పాయకరావుపేట మండలం సీతారాంపురం పీఎల్ పురం ప్రాంతాల వద్ద పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసే చోట ఈ కార్యక్రమం ఘనంగా జరుగుతుంది అని అంటున్నారు. ఉత్తరాంధ్రకు ప్రయోజనంగా : ఇదిలా ఉంటే పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీరు తరలి రావడం వల్ల ఉత్తరాంధ్రకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అంటున్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా విశాఖపట్నం అనకాపల్లి ప్రాంతాల కోసం దాదాపు 27 టీఎంసీల నీటిని నిల్వ చేసి పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది దీంతో ఈ ప్రాంతంలోని వ్యవసాయానికి భారీ ఊరట కలగనుంది. సరిగ్గా ఇపుడు ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న ఉత్తరాంధ్ర రైతులకు ఇది ఎంతో తీపి కబురుగా మారుతోంది. ఈ గోదావరి జలాలు వ్యవసాయానికి ఎంతో ఊరటనిస్తాయని అంటున్నారు. భవిష్యత్తు తరాల కోసం : అంతే కాదు ఉత్తరాంధ్రాలో వరుసగా వస్తున్న పరిశ్రమలతో పాటు విశాఖ ప్రజలకు తాగునీరు కూడా లభించనుంది. పాతిక లక్షలకు పైగా జనాభాతో ఇప్పటికే అధిక భారం మోస్తున్న విశాఖ నగరంతో పాటు చుట్టుపక్కల పెరుగుతున్న జనాభా అవసరాలకు తాగు నీరు అవసరం ఉందని అంటున్నారు. ఇక పారిశ్రామిక అవసరాలకు గోదావరి నీరు శాశ్వత వనరుగా ఉపయోగపడుతుందని అంటున్నారు. దాంతో అందరి చూపూ సెప్టెంబర్ 2 మీదనే ఉంది. ఆ రోజున జరిగే జల హారతి కార్యక్రమం ఉత్తరాంధ్ర ప్రాంతం సాగునీటి రంగంలో ఒక మైలురాయిగా నిలవనుందని జల వనరుల శాఖ నిపుణులు చెబుతున్నారు.

# కిర్గిస్థాన్‌లో ప్రధాని మోదీకి ఘన స్వాగతం

## 'భారత్ మాతా కీ జై' నినాదాలతో హోరెత్తిన పరిసరాలు..

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎస్‌సీఓ సదస్సు కోసం కిర్గిస్థాన్ చేరుకున్నారు. బిష్కెక్‌లో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. 'భారత్ మాతా కీ జై' నినాదాలతో పరిసరాలను హోరెత్తించారు. కిర్గిస్థాన్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రెండు రోజుల పాటు పలు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొననున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బిష్కెక్‌లో మొదటగా 'ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా' సభ్యులతో సంభాషించనున్నారు. ఆ తర్వాత మహాత్మా గాంధీ మెమోరియల్ పార్క్‌ను సందర్శించి, అక్కడ ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. '6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్' ప్రారంభోత్సవ వేడుకకు కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. రేపు( సెప్టెంబర్ ఒకటో తేదీ) షాంఘై సహకార సంస్థ 26వ శిఖరాగ్ర సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు.



## పరిశ్రమలకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు..

## 33శాతం పచ్చదనం తప్పనిసరి

అమరావతి : ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం వల్ల వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యతన్నారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ఏపీవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ–గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ ఆదేశించారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.



# బద్లావ్ జరూరి హై ! బి.జె.పి హటావో దేశక్ బచావో

**మార్పు కావాలి!! మార్పు రావాలి !!"**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**




రాజమండ్రి, ఆగస్ట్ 31:భారత రాజ్యాంగాన్ని, లౌకిక విలువలను కాపాడుకోవడం కోసం దేశం లో తక్షణమే మార్పు కోరుతూ సెప్టెంబర్ 1 న ఢిల్లీ లో జరిగే సీపీఐ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు ఆదివారం తెల్లవారుజామున చలో ఢిల్లీ లో భాగంగా ఏపీ ఎక్స్‌ప్రెస్ కు సీపీఐ ఏఐటీయూసీ శ్రేణులు బయలు దేరి వెళ్లారు ఆ కార్యక్రమంకు తాటిపాక మధు జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుంచి 14 వరకు ప్రజల కోసం... ప్రజలతో కలిసి... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అనే నినాదంతో ఈ పాదయాత్ర చేపట్టామని తెలిపారు ఈ పాదయాత్ర తో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రజల గొంతుకగా ప్రభుత్వానికి వినిపించే పోరాట యాత్రగా కొనసాగుతోందని వెల్లడించారు. పాదయాత్ర అనంతరం నేడు ఢిల్లీ వెళుతున్నామని అన్నారు ప్రధాని మోదీ ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతూ.. దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లదానం వెలికితీత, దేశీయత, మేక్ ఇండియా, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ నిధి , సమగ్రాభివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో, వైషమ్య రాజకీ యాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సీబీఐ, ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వాడు కొంటున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ను, ఆటూ న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తూ బీజేపీ ఇతర రాష్ట్రాలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, నిరంకుశ పాలనకు నిస్సిగ్గుగా ప్రకటిస్తోందని విమర్శించారు.మహిళలను గౌరవిస్తాం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు డీ లిమిటేషన్ , మహిళా బిల్లుకు ముడిపెట్టి చట్టసభల్లో 33 .3శాతం రిజర్వేషన్ బిల్లు వీగిపోయేటట్లు చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టెందుకు , దేశ సమగ్రత సమైక్యత కోసం ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా నిరంకుశ ప్రభుత్వ మెడలు వంచి దేశం కోసం జాతిని ఏకం చేసే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## "కంబాల దంపతుల" ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మి గణపతి హోమం



గోకవరం ఆగస్టు 31 జి స్ బి వార్త : సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులచే అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ గారి బృందం గణపతి హోమాన్ని, సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవం.



కాకినాడ ఆగస్టు 31(జిఎస్ బి వార్త) : శ్రీ గురు రాఘవేంద్ర స్వామి 355 ఆరాధన ఉత్సవాలు విశాఖపట్నం పేజావర్ అదోక్ష మఠ మరియు మధ్వ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29 నుండి మూడు రోజులు పాటు ఘనంగా జరిగినది. మధ్వ సంఘ కార్యదర్శి చిలుకూరి ముఖ్య ప్రాణారావు మరియు మఠ మేనేజర్ పండిత పవన్ ఆచార్ స్వీయ పర్యవేక్షణలో ఆరాధన ఉత్సవాలు ఘనంగా సోమవారంతో ముగిసాయి. ప్రధాన అర్చకులు ప్రసాద్ చే శ్రీ రాఘవేంద్ర స్వామి మృత్తిక బృందావనానికి విశేష పంచామృతాభిషేకాలతో పాటు అద్భుతమైన పుష్పాలంకరణ చేశారు. ఆరాధన సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి రచించిన పరిమళ గ్రంధాన్ని పండిత పవనా చార్ పారాయణ చేశారు. మధ్వ సంఘ కార్యదర్శి చిలుకూరి ముఖ్య ప్రాణారావు మరియు కమిటీ సభ్యులు కలిసి భక్తిశ్రద్ధలతో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా అనేక ఏర్పాటు చేశారు .మధ్య ఆరాధన సందర్భంగా ఆదివారం నాడు ప్రాంతాల నుండి పండితులను ఆహ్వానించి గురువులకు సమర్పించిన నూతన వస్త్రాలతో అలంకార సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు .తొలి రోజున సాయంత్రం డాక్టర్ బైందూరి ఉత్సల కరెంత్ సంగీత కార్యక్రమం జరిగింది . శ్రీ రాఘవేంద్ర స్వామి మహిమలపై డాక్టర్ పరశు రామ్ ప్రసంగించారు. రెండవ రోజు తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ కు చెందిన పరిమళ భజన మండలి ఆ కొండ వెంకట్రావు బృందం చే అద్భుతమైన దాసరి ,అన్నమయ్య పలువురి కీర్తనా ఆచార్యులకు చెందిన కీర్తనలు సుమారు మూడు గంటల పాటు అద్భుతంగా ఆలపించారు. వందమందికి పైగా భజన మండలి సభ్యులు అందరూ రాఘవేంద్ర స్వామి ఆరాధనలో సంకీర్తన సమర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించుకున్నారు. ఆరాధన సందర్భంగా కనకాభిషేక కార్యక్రమాన్ని జరిపించారు. పల్లకి ఉత్సవం, రథోత్సవం రంగపూజ వంటి విశేష కార్యక్రమాలు జరిగాయి. వినూత్న రీతిలో చుండూరు పరమేశ్వర శర్మ కే సంగీత అష్టావధాన కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. ప్రసన్న వెంకట కోలాట భజన మండలి ,ఎం వి వి సిటీ, శ్రీమతి శశికళ బృందం కోలాట కార్యక్రమం జరిగింది. ఆరాధన ముగింపు సందర్భంగా కార్యదర్శి ప్రాణ రావు మాట్లాడుతూ గురువుల అనుగ్రహంతో మూడు రోజులపాటు ఆరాధన కార్యక్రమం విజయవంతంగా జరిగిందని అన్నారు. సుమారు నాలుగు వేలు మందికి పైగా అన్న సంతర్పణ కార్యక్రమా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు ఆధ్యాత్మిక సంస్థలు కూడా పాలుపంచుకోవడం విశేషం అన్నారు. కార్యక్రమంలో మధ్వ సంఘ కమిటీ సభ్యులు కోఠి నరసింహారావు, ఆర్మీ లక్ష్మణరావు మారేమండ సీతారామయ్య రాచూరిపార్థసారథి ,భాస్కరరావు, రమణారావు ,ఉలుగుండం రామకృష్ణ ,మోసలగంటి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ ఎస్సైగా ఆర్. శివాజీ..



కోరుకొండ ఆగస్టు 31 (జి ఎస్ బి వార్త) కోరుకొండ మండలం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా సోమవారం ఆర్ శివాజీ బాధ్యతలను స్వీకరించారు .గతంలో గోకవరం ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై కోరుకొండ ఎస్ఐ గా పని చేశారు. కోరుకొండలో కొంతకాలం పనిచేసి తన కంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నారు. తధానంతరం బొమ్మూరు రాజమండ్రి దేవరపల్లి తదితర ప్రాంతాల్లో పని చేసి శివాజీ తిరిగి కోరుకొండ పోలీస్ సర్కిల్లో కోరుకొండ స్టేషన్ ఎస్ఐ గా నియమితులయ్యారు.

# భక్తిశ్రద్ధలతో పందిరిరాట ముహూర్తం.. పాల్గొన్న కంబాల దంపతులు

**గణపతి నవరాత్రి ఉత్సవాలకు రూ.లక్ష, విగ్రహానికి రూ. 50 వేలు విరాళం**







గోకవరం ఆగస్టు 31 జి ఎస్ బి వార్త తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం గ్రామం మెయిన్ సెంటర్లోని, పీహెచ్సి పక్కన ఉన్న గణపతి ఆలయం వద్ద గణపతి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా పందిరిరాట ముహూర్తం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కంబాల దంపతులను ఘనంగా సత్కరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు రూ.లక్ష, గణపతి విగ్రహానికి రూ. 50 వేలు విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు గారు ప్రకటించారు. గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



పిఠాపురం (జిఎస్ బి వార్త) : తమ భూములలో అక్రమంగా ప్రవేశించే దమ్ము చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమ భూములకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకే మల్లవరం గ్రామానికి చెందిన దళితులు పిఠాపురం పాడ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించి అనంతరం పాడా పి.డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన ఏఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు మాట్లాడుతూ గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరం గ్రామంలోని ఆర్ఆర్బీ చెరువు గర్భం(మెరక భూమి) ను గత 53 ఏళ్లుగా దళితులు సుమారు 200 మంది సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు పడకపోవడం వల్ల పంట వేయొద్దని గవర్నమెంట్ వారు సూచన మేరకు దళితులు పంట కొంతమేర వేయలేదని అన్నారు. ఇదే అదునుగా చూసుకుని చేబ్రోలు కి చెందిన పెంకె రమణ, చింతపల్లి శ్రీను అనే వ్యక్తులు పిఠాపురం మహారాజా గారి మనవడు తాలూకా పి.ఏ సూరిబాబు అని చెప్పుకుంటూ దళితులకు తెలియకుండా గ్రామ వి.ఆర్.ఓ సహకారంతో అక్రమంగా ట్రాక్టర్లతో దమ్ము చేయించడమే కాకుండా మాకు అధికార పార్టీ అండగా ఉంది, మమ్మల్ని ఏమి చేయలేరు! మీ మీద కేసులు పెట్టిస్తాం! అంటూ దళితులపై బెదిరింపులకు దిగడం దారుణం అన్నారు. దళితుల భూములకు రక్షణగా ఉండవలసిన వీఆర్వో భూ కబ్జాదారులకు సహకరిస్తూ వారికి కొమ్ము కాయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి, దళితుల భూములు అక్రమంగా ప్రవేశించి, ట్రాక్టర్లతో దమ్ము చేయించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుని, దళితుల భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో....... ఖఅట్బ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు ఏ ఐ ఎఫ్ టు యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు డి నారాయణమూర్తి నాయకులు కేశవరపు వీరన్న గొర్ల శివ కుంచే రామచంద్రరావు తాతపూడి లాజరు నందిక సుబ్రహ్మణ్యం పండు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో సంస్థలు బలోపేతం కావాలి : నాబార్డ్ ఏజీఎం




పెద్దాపురం, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : ఎన్జీవో సంస్థలు మరింత బలోపేతమై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నాబార్డ్ ఏజీఎం డా. ఎల్లపు సోము నాయుడు అన్నారు. పెద్దాపురం కల్వరి మిరాకిల్ చర్చ్ నందు ఏపీ ఎంజీవో నూతన కమిటీ సమావేశం సోమవారం జరిగింది. అధ్యక్షులు పురుషోత్తం దాస్ లంక అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అధితిగా నాబార్డ్ ఎజీయమ్ డా. సోము నాయుడు వచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ద్వారా చేస్తున్న సమాజ సేవ అభినందీయం అన్నారు. అయితే సంస్థల కార్యకలాపాలకు ప్రాజెక్ట్స్, రుణాలు ఏ విధంగా తెచ్చుకోవాలో వివరించి తద్వారా మరింత సేవలు చేయాలని కోరారు. ఇంకా కె ప్రభాకర్, సాగర్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ విచ్చేసి సంస్థల నియమ నిబంధనలు, సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కరుణ్ రాజ్, కార్యదర్శి స్టీఫెన్, కోశాదికారి పిఎల్ రాజు, డా. రాజు, విజయరావు, పిజి కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ల నుండి 21 మంది ఎంజీవోలు పాల్గొన్నారు.

## ఈగల్ టీమ్ చే "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన...

సామర్లకోట, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : సామర్లకోట గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమం కాకినాడ ఈగల్ టీ సిఐ జి వెంకటేశ్వర రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం, అనుమానాస్పద కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే "ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972"కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లీలా శ్రీదేవి, కళాశాల సిబ్బంది, ఈగల్ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# పవన్ కళ్యాణ్ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**డిసిసిబి చైర్మన్ బాబు**



పెద్దాపురం, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అనట్లుగా ప్రతి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు జరగాలని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పిలుపునిచ్చారు. సోమవారం పెద్దాపురం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన శ్రేణులకు వేడుకల నిర్వహణపై తుమ్మల బాబు దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీన జరగనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ఏర్పాట్లు, నియోజకవర్గాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, భారీ బైక్ ర్యాలీలు, కార్యకర్తల భాగస్వామ్యం తదితర అంశాలపై నాయకులతో చర్చించి పలు సూచనలు, దిశానిర్దేశాలు చేశారు. పవన్ కళ్యాణ్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడిగా, యువతకు స్ఫూర్తిగా, సమాజంలో మార్పు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. అలాంటి మహానేత జన్మదిన వేడుకలను ప్రతి జనసేన కార్యకర్త ఒక బాధ్యతగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించనున్నాయని తెలిపారు. కాకినాడ జిల్లాకు సంబంధించి పిఠాపురం నియోజకవర్గంలో ప్రత్యేకంగా భారీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత భారీ బైక్ ర్యాలీలుగా పిఠాపురం చేరుకుని, ఆర్ఆర్‌బిహెచ్ఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 500 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నియోజకవర్గాల నుంచి బయలుదేరే బైక్ ర్యాలీలు పిఠాపురంలో కలుసుకుని, జనసేన పార్టీ బలాన్ని, కార్యకర్తల ఐక్యతను చాటిచెప్పే విధంగా భారీ ప్రదర్శనగా కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ యువజన విభాగానికి సంబంధించిన ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరణ, లోగో ఆవిష్కరణ, యువతను ఉత్తేజపరిచే ప్రత్యేక గీతం ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పిఠాపురంలో జరగనున్న ఈ భారీ జన్మదిన వేడుకలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. వారి ప్రసంగాల అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కేరళ నుంచి ప్రత్యేక స్క్రీన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ శ్రేణులను ఉద్దేశించి సందేశం అందించి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పేదలకు సహాయం, విద్యార్థులకు అవసరమైన సహకారం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని నాయకులకు సూచించారు. జనసేన పార్టీ అంటేనే సేవ, సమాజం పట్ల బాధ్యత, ప్రజల పట్ల నిబద్ధత అనే భావనను ప్రతి కార్యక్రమం ద్వారా చాటిచెప్పాలని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే విధంగా జన్మదిన వేడుకలను నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్త, యువత మరియు అభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత నాయకులకు సూచించారు. పిఠాపురం చేరుకునే కార్యకర్తలకు మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తుమ్మల రామస్వామి బాబు గారు తెలిపారు. కాకినాడ జిల్లా నలుమూలల నుంచి జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ బైక్ ర్యాలీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...



సామర్లకోట, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని సామర్లకోట పట్టణం 23వ వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్కారానికి శాసన సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప ద్వారా కృషి చెయ్యనున్నట్టు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధికి సంభందించి ప్రజలకు కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార్ స్వామి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీశ్ మోహన్, బలుసు, నిడదవోలు వీర్రాజు, గోలి శ్రీరాం, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో కస్టమ్స్ చీఫ్ కమిషనర్ పూజలు



సామర్లకోట, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో హైదరాబాదుకు చెందిన కస్టమ్స్ చీఫ్ కమిషనర్ ఎ ఆర్ ఎస్ కుమార్ బృందం సోమవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన కమిషనర్ బృందం తొలిత భీమేశ్వర స్వామిని బాలా త్రిపుర సుందరి అమ్మవారి లను దర్శించుకున్నారు. అనంతరం వారికి ఆలయ పండితులు నందిమండపంలో పండిత ఆశీర్వచనాలు అందజేసి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బలమేలకంతం, ఆలయ పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పదవి కోరుకోవట్లేదు.. PCC చాలు: మహేశ్ గౌడ్



తెలంగాణ : రాబోయే ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తాను మంత్రి పదవిని కోరుకోవడం లేదని, మరోసారి పీసీసీ చీఫ్‌గానే కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం చూపవని, ఆరు గ్యారంటీల్లో చాలా వరకు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విధానపరమైన నిర్ణయాల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.

# గంజాయి,డ్రగ్స్ - దుష్పరిణామాలు" సైబర్ నేరాలు పై పోలీసులు అవగాహన



జగ్గంపేట (జిఎస్ బి వార్త) : జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో ప్రజలకు చట్టాలు,గంజాయి,డ్రగ్స్ - దుష్పరిణామాలు" సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట సిఐ బి తిరుపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి వలన ఆరోగ్యం, కుటుంబం మరియు సమాజంపై పడే దుష్ప్రభావాల గురించి ప్రజలకు మరియు యువతకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా, జగ్గంపేట సీఐ 9440786529, జగ్గంపేట ఎస్సై 9440796569 డయల్ 112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మద్యం తాగి వాహనం నడపరాదు..



జగ్గంపేట (జిఎస్ బి వార్త) : జగ్గంపేట పోలీసు సర్కిల్ పరిధిలో సర్వీసు వాహనములు వ్యాన్, లోడ్ ఆటో, జీపు,టాటా ఏసి, ఆటో లలో, ఫాసింజర్స్ ను ఎక్కించరాదని, అతిక్రమించి ఎవరైన లోడ్ వాహనములలో జనాలను ఎక్కిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని వాహనములను సీజ్ చేసి బ్రేక్ ఇన్స్పెక్టర్, చేక్ రిపోర్టు రాస్తామని, జగ్గంపేట మండల పరిధిలో వ్యాన్, సర్కిల్ పరిధిలోని ప్రవేటు స్కూల్ బస్సులు ఫిట్నెస్ ఉండాలని, అతి జాగ్రత్తలు పాటించాలన్నారు.. జగ్గంపేట లోని లోడు ఆటో, వ్యాను, పాసిజర్ ఆటో డ్రైవర్లుతో జగ్గంపేట ఎసై టీ. రఘు నాద రావు. ఈసదర్భంగా టి. రఘునాధ రావు మాట్లాడుతూ జగ్గంపేట పోలీసు సర్కిల్ పరిధిలో ని లోడ్ వాహనములువ్యాన్లు, రోడ్డు పై తోపుదు బళ్ళు, పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా తీర్థయాత్రలు, పెళ్ళిల కు వ్యాన్లలో, జనాల్ని ఎక్కించుకోరాదన్నారు.. ప్రమాదవ శాత్తు ఎమైన జరిగితే వ్యాన్లో అధిక సంఖ్యలో జనాలు నిలుచుని ఉ ండడంతోఘోర ప్రమాధవం సంభవించవచునన్నారు. అదేవిధంగా ఆటోలలో ముందు సీటులో ప్రయాణీకులను ఎక్కించరాదన్నారు. పరిసర ప్రాంతాలలో ఎదో ఒక్క చోట మోటారు వెహికల్ఇన్పెక్టర్,, పోలీసు వారు, స్పేషల్ టీములు భిన్నంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి రూల్స్ అక్రమిస్తే తక్షణం వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనాలు నిర్వహించి రూల్స్ అతిక్రమిస్తే తక్షణం వారిపై పెద్ద మొత్తంలో ఫైన్ రాయటమే కాకుండా వెహికల్ను సీజ్ చేసే పరిస్థితి ఉండడంతో వాహన డ్రైవర్లు అందరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు బ్యాడ్జీ లైసెన్సు పొందాలన్నారు. ఎవరైన సీనియర్ డ్రైవర్లు అయినా లైసెన్సు తప్పనిసరిగా కలిగిఉండాలన్నారు. అదేవిధంగా డ్రైవర్లు కుటుంబాలకు ఇటీవల ప్రభుత్వం అందిస్తున్న ప్రమాద భీమా పాలసీని అందరు నమోదు చేయించు పోవాలన్నారు. తద్వారా మీకు మీకుటుంబానికి ఎనో ప్రయోజనాలు పొందే అవకాశం ఉందన్నారు. డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా , యూనిఫామ్ వేసుకుని ప్రయాణించాలన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రవేటు స్కూల్ బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. పాఠశాలకు సంబంధించి న వ్యాన్లు, బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు,,, కిటికిలకు గ్రీల్స్, మంచి కండీషన్లో ఇంజన్ మరియు టైర్లు ఉండాలన్నారు. కొంత మంది డ్రైవర్లు డబ్బులకు కకుర్తి పడి ఆటో ముందు సీట్లో ఇద్దరు లేదా ముగ్గురు ప్యాసింజర్లను ఎక్కించుకుని ప్రాణాలు తీస్తున్నారు.దీంతో అత్యవసర సమయంలో గాని, సాధరణ పరిస్థితిలో గాని డ్రైవర్ చేతిలో ఉన్న ఆటో హ ?యండీల్ తిరగక ప్రమాదాలు సంభవిస్తున్నాయని దీని ద్వారా ప్రాణా నష్టం ఏర్పాడుతుందని. ఆకస్మాతుగా సంభవిచే ఈ ప్రమాదంలో వల్ల క్షతగాత్రులు, మృతుని కుటుంబాలు దిక్కులేని స్థితికి చేరుకుని, ఇంటి ఆధారం కొల్పోయి రోడ్డున పడుతున్న పరిస్థితిలు జరుగుతున్నాయన్నారు. కావున దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలు గురించి ఆలోచించుకుని ముందు సీట్లో ప్రయాణీకులను ఎక్కించుకోకుండా జా గ్రతగా వాహనాలను నడపాలన్నారు. మరి ముఖ్యంగా ఆటో ముసుగులో కొంత మంది రౌడీలు, దొంగలు, తాగు బోతులు రాత్రి, పగలు తేడా లేకుండా తిరుగుతున్నారు. ఆటోల ద్వారా దొంగ తనాలు సులభ వద్దతి ద్వారా చేసేందుకు ఆటోలనే ఎంచుకుంటున్నారని. ఆటు వంటి, వారి భారీన పడి జీవితాలు చిన్నాభిన్నం చేసుకోవదని హెచ్చరించారు. ఆటో నడిపే డ్రైవర్లు వంటి పై, కాకి షర్టు వేసుకునే వాహనం నడపాలన్నారు. షర్టుపై కాకిషర్టు వేసుకోవడం మంచి పద్దతి కాదన్నారు. మద్యం తాగి వాహసలు నడిపితే కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేసిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మార్గం మధ్యలో పోలీసులు తనిఖీలలో పట్టుబడితే వారికి కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. ముద్దాయిలుగా ఉన్న వారికి కోర్టు మేజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారం మధ్యం తాగి వాహనం నడిపిన డ్రైవర్లకు జైలు శిక్షా, మరియు భారీ జరిమాన విధింస్తున్నారన్నారు. కావున ఎవ్వరు మధ్యం తాగి వాహనం నడపా రాదన్నారు.

# కోటిలో పారిశుద్ధ్యం అద్వాన్నం..



కోరుకొండ ఆగస్టు 31 (జిఎస్ బి వార్త) : కోరుకొండ మండలం కోటి గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారయింది. స్థానిక గ్రామపంచాయతీ సంబంధించిన కార్యకలాపాలు అసలు జరుగుతున్నాయా లేవా అని అనుమానాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఊరికి మొదటిలోనే గ్రామంలోనికి వచ్చే వారికి చెత్త ద్వారా స్వాగతం చెబుతున్నట్లుగా ఉన్నది. అధికారుల పాలన ఈ విధంగా తయారవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్పంచ్ లేకపోతే ఉద్యోగులు జీతాలు తీసుకోవడం లేదా గ్రామానికి సంబంధించిన పనులు చేయవలసిన అవసరం ఉన్నదా లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెత్త ఎక్కడికి అక్కడే ఉండి పోవడం వలన వర్షాకాలం కావడంతో దోమలు విపరీతంగా వ్యాపించి వ్యాధులకు కారణం అవుతున్నాయని పలువురు గ్రామస్తులు చెప్తున్నారు. పంచాయితీ ఉన్నతాధికారులు స్పందించి కోటి గ్రామం ప్రారంభంలోనే ఉన్నటువంటి చెత్తను తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పలువురు కోరుతున్నారు.

# చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలంటూ వినతి



పెద్దాపురం, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : వందేళ్ళ చరిత్ర కలిగిన పెద్దాపురం పురపాలక సంఘం చైర్మన్ పదవి ఈసారి ఎస్సీలకు కేటాయించేలాగ చర్యలు చేపట్టాలని పెద్దాపురం పట్టణానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు ఆర్డీవో అధికారులకు విన్నవించుకున్నారు. మాజీ కౌన్సిలర్ గుర్రాల యాకూబ్, బేదంపూడి సత్తిబాబు, తాతారావు తో పాటు పలువురు ఆర్డీఓ కార్యాలయం ఏవో మాధవరావు కు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. పెద్దాపురం పురపాలక సంఘం ఏర్పడి 100 సంవత్సరాలు పైబడిన నేటికీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు చైర్మన్ గిరి పొందలేదని వారు పేర్కొన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉన్న ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. పెద్దాపురం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అధిక సాంద్రత కలిగిన ఎస్సీలకు వార్డు కౌన్సిలర్లుగా నిలబడేందుకు వివిధ రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వాలని, అధికారులు ఎస్సీ వార్డుల రిజర్వేషన్లను పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పెద్దాపురం పురపాలక సంఘాన్ని దళితులు పాలించేందుకు ఎస్సీలకు కేటాయించాలని వారు కోరారు. అలాగే ప్రస్తుతం ఉన్న రెండు వార్డులకు మరో రెండు వార్డులు ఎస్సీలకు కేటాయించేలాగ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నాయకులంటే ప్రజల ఇబ్బందులను తెలుసుకుని, అధిష్టానానికి వివరించి పరిష్కరించే బాధ్యత'

## పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి




కరప ఆగస్టు 31:(జిఎస్ బి వార్త) : నాయకులు అంటే ప్రజల ఇబ్బందులను తెలుసుకుని, అధిష్టానానికి వివరించి పరిష్కరించే బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలిపారు. కరప మండలం అరట్లకట్ట లో శనివారం నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' లో కాకినాడ రూరల్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 20 గ్రామాలు, కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని 6 డివిజన్లో, కరప మండలంలో సోమవారం నాటికి 9 గ్రామాల్లో పర్యటించినట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో పెన్షన్లు, హౌసింగ్ బిల్లులకు సంబంధించి ప్రజల నుండి వచ్చిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. నాయకులు అంటే ప్రజల ఇబ్బందులను తెలుసుకుని, అధిష్టానానికి వివరించి పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని, ఆ దిశగా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చూపిన ఆదర్శాలు, క్రమశిక్షణతోనే తాము దశాబ్దాలుగా పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పేద ప్రజలకు రూ.2 లకే కిలో బియ్యం, ఇళ్లు, వస్త్రాలు అందించిన మహోన్నత చరిత్ర ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాలు, పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు నాయుడు, లోకేష్ కొనసాగిస్తూ ప్రజలకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగిస్తున్నారని, కూటమి సభ్యులందరి సహకారంతో రాష్ట్రంలో సుస్థిర పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నామని అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, మాజీ జడ్పీటీసీలు నులుకుర్తి వెంకటేశ్వరరావు, బుంగా సింహాద్రి, క్లస్టర్ ఇన్చార్జీలు మద్దూరి స్వామి, బావారం సొసైటీ ప్రెసిడెంట్ గంటా వీరన్న చౌదరి, మాజీ సర్పంచ్ కంటే సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ చల్లా భాస్కరరావు, కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకన్న, ఐటీడీపీ కాకినాడ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి గుబ్బల ప్రసాదరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బండారు మురళి కూటమి నాయకులు నిమ్మలపూడి నాగేశ్వరరావు, కురుకురి బెంజిమెన్ రాజు, కదారి వీరరాఘవరావు, తొలిమిల్లి బాబురావు, మేడిశెట్టి పెంటయ్య, చొల్లంగి బూరయ్య, ఎం ప్రకాష్, బత్తుల సతీష్ కుమార్, పెద్దిరెడ్డి మురళీకృష్ణ, షేక్ మీరా సాహెబ్, కొమిరిశెట్టి నరసింగరావు, పులపకూర శుభ మహేష్, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, చాట్ర ఇమ్మానియేలు, గుబ్బల శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై సి వై ఎఫ్ డైరెక్టర్ మూర్తి రాజుకు అరుదైన గౌరవం

## -12 లక్షల మంది యువతను సన్మార్గంలో నడిపించిన సేవలకు గుర్తింపుగా 'గ్లోబల్ బ్రాండ్ అవార్డు--2026'-



కాకినాడ:(జిఎస్ బి వార్త) ప్రపంచవ్యాప్తంగా యువతను సన్మార్గంలో నడిపించేందుకు సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. సి.వై.ఎఫ్ వ్యవస్థాపకులు రెవ.డా.బి.హెచ్.వి మూర్తిరాజుకు ప్రతిష్టాత్మకమైన 'గ్లోబల్ బ్రాండ్ అవార్డు--2026' లభించింది. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి ఆయా రంగాల్లో నిష్ణాతులైన 50 మందిని గ్లోబల్ అంబాసిడర్లుగా ఎంపిక చేసి ఈ అవార్డులకు ఆహ్వానించగా, భారత్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాకినాడ కు చెందిన మూర్తిరాజుకు అరుదైన అవకాశం దక్కింది. గత 29సంవత్సరాలుగా యువతను సన్మార్గంలో నడిపించేందుకు సివైఎఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డ్రగ్స్‌కు బానిసై, ప్రేమ పేరుతో మోసపోయి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇప్పటివరకు సుమారు 12 లక్షల మంది యువతను సన్మార్గంలో నడిపించిన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీలంక కొలంబో టెంపుల్ ట్రీ లో ఉన్న ప్రధానమంత్రి నివాసంలో నిర్వహించిన గ్లోబల్ బ్రాండ్ అవార్డ్స్--2026 సీజన్- 2 కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులను సత్కరించారు. ఆధ్యాత్మిక తత్వవేత్తలు, రచయితలు, గాయకులు, సంగీత విద్వాంసులు, ప్రముఖ కొరియోగ్రాఫర్లు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, జ్యోతిష్యశాస్త్ర నిపుణులు, వాస్తు నిపుణులు, వేద పండితులు, శాస్త్రజ్ఞులు, ప్రభుత్వ అధికారులు తదితర రంగాల్లో పేరుగాంచిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం వివిధ దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని శ్రీలంక 7వ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన పేర్కొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీలంక సంప్రదాయ లాంఛనాలతో ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం ఎనీ హెల్ప్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ గ్లోబల్ బ్రాండ్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా వివిధ రంగాల్లో మరింత స్ఫూర్తిదాయకంగా సేవలు అందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ ప్రతిష్టాత్మక పురస్కార మహోత్సవంలో పాల్గొన్న కాకినాడకు చెందిన రెవ. డా. బి. మూర్తిరాజుకు అరుదైన గౌరవం దక్కడంపై కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. గ్లోబల్ బ్రాండ్ అవార్డును అందుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన మూర్తిరాజుకు రాజమండ్రి విమానాశ్రయంలో సి వై ఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రెవ. డా. మూర్తిరాజు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువతను ఆధ్యాత్మికంగా, సన్మార్గంలో నడిపించే అవకాశం కల్పించినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రార్థనలో, సేవా మార్గంలో నడిపించిన తన తల్లికి ఈ అవార్డు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తన వెనుక నిలబడి నిరంతరం సేవలందిస్తున్న వందలాది సి వై ఎఫ్ నాయకులు, ప్రతినిధులు, ప్రార్థనాపరుల సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. యువత భవిష్యత్తును మెరుగుపరిచే దిశగా సి వై ఎఫ్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివైఎఫ్ రాష్ట్ర నాయకులు సి కె. సింగ్,పాస్టర్ మాసా సుదీర్ సన్నీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సిస్టర్ ఉషారాణి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ జంగా గాగరిన్, విజయ భాస్కర్, పెయ్యల నాని బాబు, మచ్చా బుజ్జి బాబు, వారా వినోద్, మధుసూదన్ రావు, అశోక్,మధు, రవీంద్ర,లోకేష్, చరణ్ ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవున్ని దర్శించిన ఏపీ హైకోర్టు జడ్జి డి. రమేష్

అన్నవరం, (జి ఎస్ బి వార్త),ఆగష్టు - 31 : శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి డి. రమేష్ కుటుంబ సభ్యులతో సోమవారం విచ్చేసారు. రత్నగిరిపై ఆయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన వేద పండితులు వీరికి ఆశీర్వచనం గావించి వేదాశీస్సులు అందజేశారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబూరావు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, ఫొటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు, సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ గణపతి, రిటైర్డ్ ఆర్ఐ భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జడ్జికి అన్నవరం పోలీసులు బందోబస్త్ నిర్వహించారు.



# కుళాయి చెరువు వివేకానంద పార్కులో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ టిక్ టాక్



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ అభివృద్ధికి తన పూర్తిగా కట్టుబడి ఉన్నానని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.సోమవారం సాయంత్రం కాకినాడ కుళాయి చెరువు వివేకానంద పార్కులో వాకింగ్ చేస్తూ పాత్రికేయులు తో ముచ్చడించారు.గత ప్రభుత్వ హయాంలో పొన్నాడ వద్ద ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నిర్మాణం పనులు 10 శాతమే పూర్తయితే తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి నిధులు రాబట్టి 100% పూర్తయి త్వరలోనే ప్రారంభానికి సిద్ధమైందని ఆయన తెలిపారు. కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులో తీసుకురావడానికి గత రెండేళ్లుగా ప్రయత్నం చేస్తున్నానని, రాష్ట్రంలోనే ఆసుపత్రిని ముందంజలో ఉంచేందుకు ప్రతి నిమిషం ఆలోచిస్తున్నానని శ్రీనివాస్ తెలిపారు. కాకినాడ వివేకానంద పార్కులో సమస్యను స్వయంగా తెలుసుకునేందుకు పార్క్ కి విచ్చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా ఉదయ్ శ్రీనివాస్ సామాన్య వాకర్ గా వచ్చి వాకింగ్ చేస్తూ పార్కులోని సమస్యలను గుర్తించారు. పార్కులో లైటింగ్ సక్రమంగా లేదని జిమ్ చేసే సామాగ్రి సరిగ్గా పనిచేయడం లేదని ఆయన తెలుసుకున్నారు. వివేకానంద పార్క్ అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాకింగ్ చేస్తున్న ఎంపీకి కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ ఉపాధ్యక్షుడు యనమదల రాజేష్ పార్కులో ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో మందికి ఆహ్లాదాన్ని పంచి ఇస్తున్న ఒక వాకర్ గా అభివృద్ధి చేయడం తన బాధ్యతని ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమం లో రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధి సహకరిస్తాను : మంత్రి సుభాష్

## ఘనంగా కాకినాడ రూరల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం





కాకినాడ, రూరల్ ఆగస్టు 31:(జిఎస్ బి వార్త) : కాకినాడ రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం కాకినాడ రూరల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం కాకినాడ ఇంద్రపాలెంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు . కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ)అధ్యక్షత వహించారు. నూతనంగా ఎన్నికైన కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం మహోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కూటమిలో పనిచేసిన అందరికీ గుర్తింపు ఉంటుందని చెప్పారు. గడచిన రెండున్నర ఏళ్ల హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించామని చెప్పారు. ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని అభివృద్ధితో ఐక్యంగా తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాసుమేను మంగ మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, రంబాల వెంకటేశ్వరరావు, చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు, కరప ఏఎంసీ చైర్మన్ ముద్రగడ్డ రమేష్, రుడా చైర్మన్ బొద్దు వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా నీటి సంఘం అధ్యక్షులు సునీల్, కుడా చైర్మన్ తలాటం సత్య, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులుగా అబ్బులు ఎన్నిక




పెద్దాపురం, ఆగస్టు 31, జి ఎస్ బి వార్త : ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర అధ్యక్షులుగా పి అబ్బులు, ప్రధాన కార్యదర్శిగా సుగ్గిరెడ్డి ఎన్నికయ్యారు. పెద్దాపురంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఏడవ రాష్ట్ర మహాసభలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. దానిలో రాష్ట్ర అధ్యక్షులుగా పి అబ్బులు, ప్రధాన కార్యదర్శిగా సుగ్గిరెడ్డి, ఉపాధ్యక్షులుగా టీ వీరబాబు, సహాయ కార్యదర్శిగా బీ సిద్దు, కోశాధికారిగా ఎస్ మునెప్ప కార్యవర్గ సభ్యులుగా పి శ్రీనివాస్, ఏసిహెచ్ రాజు, కురసం రాంబాబు, పండు, కె.విజయ్, నానితో పాటు 17 మందితో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పివైఎల్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి చిట్టిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాగా సమావేశంలో ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని, పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మరణ హోమాన్ని ఆపాలని, క్యూబాపై అమెరికా ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయాలని తీర్మానించారు. అలాగే దేశంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయాలని, చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వేలు, ఎల్ఐసి, బ్యాంకులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు, విశాఖ ఉక్కు వంటి వాటి ప్రైవేటీ కరణను నిలిపివేయాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి దళితులపై, ఆదివాసీలపై, ముస్లిం- మైనార్టీలపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని, ఖాళీగా ఉన్న 2.35 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఏరులై ప్రవహిస్తున్న మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టి అశ్లీల సాహిత్యాన్ని నిషేధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరా 99 పైసలు చొప్పున లక్షలాది ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టడాన్ని వ్యతిరేకించారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో నిర్వాసితులైన వారందరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టే చర్యలను ప్రభుత్వం విడనాడాలని, వన్ ఆఫ్ సెవెంటీ, అటవీ హక్కుల సంరక్షణ చట్టం, పీసా చట్టం వంటి వాటిని పటిష్టంగా అమలు చేయాలని తదితర తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇంకా గత ప్రభుత్వంలో కొనసాగిన వాలంటీర్ల వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి వై ఎల్ సభ్యులు పాల్గొన్నారు.



# సినీ కబుర్లు

# సెప్టెంబర్ లో థియేటర్లలో సందడి చేయబోయే చిత్రాలు ఇవే!



కొత్త వారం వస్తే కొత్త చిత్రాల కోసం ప్రేక్షకులు ఏ విధంగా అయితే ఎదురు చూస్తారో.. కొత్త నెల వచ్చింది అంటే మరికొన్ని చిత్రాల కోసం అంతే ఆత్రుతగా ఎదురు చూస్తూ ఉంటారు. ఇక నేటితో ఆగస్టు నెల పూర్తి కాబోతోంది. రేపటి నుంచి సెప్టెంబర్ మాసం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుండి లాస్ట్ వారం వరకు పలు చిత్రాలు ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికి సిద్ధమవుతున్నాయి. మరి సెప్టెంబర్ నెలలో థియేటర్లలో రిలీజ్ కాబోతున్న ఆ చిత్రాల గురించి ఇప్పుడు చూద్దాం. ాశ్రీంశీ =ఝుం – హీరోల మోడల్‌నే ఫాలో అవుతున్న హీరోయిన్లు.. కానీ అసలు ట్విస్ట్ ఇదే! సెప్టెంబర్ 3: సుమంత్ ప్రభాస్ హీరోగా , సందీప్ రెడ్డి వంగా సమర్పణలో ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్న 'రోమాంచికం' సినిమా సెప్టెంబర్ 3వ తేదీన విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో అనంతిక సనిల్ కుమార్ హీరోయిన్గా నటిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి ఇండస్ట్రీకి డైరెక్టర్ గా పరిచయం కాబోతున్నారు. ఇదే రోజు దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'ఐయామ్ గేమ్' కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్గా నటిస్తోంది. ట్రైలర్ అద్భుతంగా ఉందని అటు ఎన్టీఆర్ కూడా పోస్ట్ పెట్టడంతో ఈ సినిమాపై కూడా అంచనాలు భారీగా నెలకొన్నాయి. సెప్టెంబర్ 4న అల్లరి నరేష్ తన పాత జోనర్ నమ్ముకుని ప్రేక్షకులు ముందుకు వస్తున్న చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. ఈ సినిమా సెప్టెంబర్ 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే శ్వేత లక్ష్మణ్, కుమార్ కాసారం జంటగా నటించిన 'సహా' చిత్రంతో పాటు శ్రీరామ్ నటించిన 'మా రాముడు అందరివాడు' చిత్రం కూడా అదే రోజు విడుదల కాబోతోంది. సెప్టెంబర్ 10: సెప్టెంబర్ రెండవ వారం అయిన సెప్టెంబర్ 10వ తేదీన కార్తీక్ హీరోగా 'సర్దార్' చిత్రానికి సీక్వెల్ గా వస్తున్న 'సర్దార్ 2' విడుదల కాబోతోంది. ముఖ్యంగా కార్తీకి తెలుగు ప్రేక్షకులలో ఉన్న క్రేజ్ , తొలిభాగానికి వచ్చిన ఆదరణ కారణంగానే ఇప్పుడు సర్దార్ 2 సెప్టెంబర్ నెలలో విడుదల కాబోతుండడంతో అందరి అంచనాలు దీని పైనే ఉన్నాయి. సుమంత్ నటించిన 'మహేంద్రగిరి వారాహి', ఆనంద్ దేవరకొండ నటించిన 'ఎపిక్' చిత్రాలు రెండు కూడా సెప్టెంబర్ 11న విడుదల కాబోతున్నాయి. 'బేబీ' చిత్రం తర్వాత మళ్లీ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కాంబోలో వస్తున్న సినిమా కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. సెప్టెంబర్ 18: నిహాల్ నటించిన 'సీక్రెట్ సోల్జర్' కూడా థియేటర్లలోకి సెప్టెంబర్ 18న రాబోతోంది. సెప్టెంబర్ 24: టాలీవుడ్ తో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. నాని నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్లో దసరా సినిమా వచ్చి భారీ బ్లాక్ బాస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో మళ్లీ ఈ మూవీపై అంచనాలు నెలకొన్నాయి..ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ప్రతి అప్డేట్ సినిమాపై ఊహించని బజ్ క్రియేట్ చేసింది. అనిరుధ్ మ్యాజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . నాని కెరియర్లో భారీ బడ్జెట్ నిర్మాణంలో రాబోతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న విడుదల కాబోతోంది. ఇందులో కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్ చేస్తుండగా .. మోహన్ బాబు విలన్ గా , కయాదులోహర్ హీరోయిన్గా నటిస్తున్నారు. సెప్టెంబర్ 25: అరవింద్ నటించిన రూపాయనమః చిత్రం విడుదల కాబోతోంది. ఇలా మొత్తానికి అయితే సెప్టెంబర్ నెల మొత్తం భారీ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి ఏ సినిమా ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

## దసరా టార్గెట్ అంటున్న టాలీవుడ్ చిత్రాలు.. మరి తమిళ్ మూవీలకు థియేటర్లు లభిస్తాయా?



థియేటర్లలో ఒక సినిమా విడుదల కావాలి అంటే.. ఆ సినిమా విడుదలయ్యే సమయంలో ఆ సినిమాకు మరో సినిమా పోటీ లేకుండా పండుగ సమయాలలో లేదా హాలిడేస్ ఉన్న సమయంలో మాత్రమే సినిమాను రిలీజ్ చేయాలని నిర్మాతలు ఆశిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ముఖ్యంగా చిత్రాలు పాన్ ఇండియా భాషలో విడుదలవుతున్న నేపథ్యంలో అటు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం అంటూ సంబంధం లేకుండా థియేటర్లలో ఆ సినిమాలను ఆయా భాషలలో డబ్బింగ్ వెర్షన్ లో రిలీజ్ చేస్తున్నారు. ాశ్రీంశీ =ఝుం – సెప్టెంబర్ లో థియేటర్లలో సందడి చేయబోయే చిత్రాలు ఇవే! ఇదిలా ఉండగా ఇప్పుడు దసరా టార్గెట్ గా ముందే కోలీవుడ్ చిత్రాలు తమ డేట్ ను అనౌన్స్ చేసినప్పటికీ.. తెలుగు సినిమాలు కూడా వరుసగా దసరా హాలిడేస్ ను టార్గెట్ గా చేసుకుంటుండడంతో తమిళ్ చిత్రాలకు తెలుగులో థియేటర్లు లభిస్తాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. రజినీకాంత్ జైలర్ 2 మొదట అక్టోబర్ 15న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా ఆ సమయంలో మరో తెలుగు సినిమా లేకపోవడంతో జైలర్ 2 సినిమాతో భారీ కలెక్షన్లు వసూలు చేసుకోవాలని కూడా ఆశించారు. అయితే ఇప్పుడు తెలుగు చిత్రాలు వరుసగా దసరా హాలిడేస్ ను టార్గెట్ చేస్తూ ఒక్కొక్కటిగా రిలీజ్ డేట్లు ప్రకటిస్తుండడంతో జైలర్ 2 సినిమాకి తలనొప్పిగా మారింది. టాలీవుడ్ లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వెంకటేష్ హీరోగా నటిస్తున్న ఆదర్శ కుటుంబం అక్టోబర్ 2న విడుదల కావాల్సి ఉండగా.. ఈ చిత్రాన్ని అక్టోబర్ 9న విడుదల చేయాలని అనుకున్నారు. ఒకవేళ ఆ డేట్ వర్కౌట్ కాకపోతే అక్టోబర్ 16వ తేదీన రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. అటు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా వస్తున్న రణబాలి సినిమాను మొదట సెప్టెంబర్ 11వ తేదీన రిలీజ్ చేయాలనుకున్నారు. అయితే ఆస్థానంలో ఆనంద్ దేవరకొండ ఎపిక్ సినిమాను రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. దాంతో ఈ చిత్రం కూడా అక్టోబర్ 16న రిలీజ్ చేయాలని మైత్రి మూవీ మేకర్స్ భారీగా అనౌన్స్ డేటును అధికారికంగా ప్రకటించింది. ఇలా టాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలు ఈ రెండు చిత్రాలను దసరా సెలవుల సందర్భంగా రిలీజ్ కి ఉంచుతున్న నేపథ్యంలో థియేటర్ల కొరత ఏర్పడే అవకాశం ఉంది. మరి ఇలాంటి సమయంలో జైలర్ 2 సినిమాకి థియేటర్లు లభిస్తాయా? అనే కామెంట్లు వ్యక్తం అవుతుండడంతో మరొకవైపు జైలర్ 2 నిర్మాతలు కూడా ఈ విడుదల తేదీని మార్చుకోవాలని ఆలోచిస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు కానీ ఈ విషయం అయితే స్పష్టంగా వినిపిస్తోంది. ాశ్రీంశీ =ఝుం – నేపాల్ వరద బాధితులకు బాలీవుడ్ మద్దతు: అంతర్జాతీయ సాయం కోరిన మనీషా కొయిరాలా అయితే ఇదే సమయంలో మరో వాదన కూడా తెరపైకి రావడం గమనార్హం. సూపర్ స్టార్ రజినీకాంత్ లాంటి సినిమా థియేటర్లలోకి వస్తోంది అంటే ఈ చిత్రానికి పోటీగా ఏ సినిమా వచ్చినా సరే అది నిలబడలేదు అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఎందుకంటే సూపర్ స్టార్ రజినీకాంత్ కు తెలుగు రాష్ట్రాలలో అపారమైన స్టార్ డం , భారీ అభిమానగణం ఉంది. మొదట జైలర్ సినిమా తెలుగులో కూడా బ్లాక్ బస్టర్ కావడంతో తెలుగు ప్రేక్షకులలో కూడా ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో తమిళ మూలాలు ఉన్న చిత్రాలు తెలుగు మార్కెట్లో మంచి కలెక్షన్లు రాబడుతున్నాయి. ఇప్పటికే సూర్య నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్ అలాగే లోకేష్ కనగరాజ్ నటించిన డిసి సినిమాలు తెలుగులోనే పెద్ద బ్లాక్ బాస్టర్ విజయాలను అందుకున్నాయి.. మరి ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకొని సినిమాను విడుదల చేస్తారా లేక వాయిదా వేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

## వారణాసి, రాకా.. కథలో ఈ కనెక్షన్స్



రాజమౌళి 'వారణాసి', అట్లీ 'రాకా' కథలు పూర్తిగా వేరు. కానీ ఇప్పటివరకు బయటకు వచ్చిన సమాచారం చూస్తే రెండింటి జానర్ దగ్గర కొన్ని పోలికలు కనిపిస్తున్నాయి. ఒకటి మహేష్ బాబుతో చేస్తున్న టైమ్ ట్రావెల్ అడ్వెంచర్. మరొకటి అల్లు అర్జున్‌తో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ యాక్షన్ సినిమా. రెండింటిలోనూ ఇప్పటి ప్రపంచంతో పాటు చాలా పాత కాలాన్ని కథలోకి తీసుకొస్తున్నారు. 'వారణాసి' విషయంలో ఈ విషయం ఇప్పటికే క్లియర్ అయింది. కథ వారణాసి నుంచి అంటార్కిటికా, ఆఫ్రికా మీదుగా పాత రోమ్ వరకు వెళ్తుందని రాజమౌళి స్వయంగా చెప్పాడు. మహేష్ కూడా సినిమాలో టైమ్ ట్రావెల్ ఉంటుందని కన్ఫర్మ్ చేశాడు. పైగా రామాయణానికి సంబంధించిన భాగం కూడా ఉంది. మహేష్ ఒక ఎపిసోడ్‌లో రాముడిగా కనిపిస్తాడని రాజమౌళి వెల్లడించాడు. 'రాకా' దగ్గర కూడా దాదాపు ఇదే తరహా కలయిక కనిపిస్తోంది. కాకపోతే అక్కడి వివరాలు ఇంకా మేకర్స్ అధికారికంగా చెప్పలేదు. ఇప్పటివరకు వచ్చిన రిపోర్ట్స్ ప్రకారం కథలో ఒక భాగం పురాణ, వేద కాలాన్ని పోలిన ట్రైబల్ ప్రపంచంలో నడుస్తుందట. మరో భాగం ఇప్పటి కాలంలో ఉంటుంది. ఈ రెండు ప్రపంచాలను సైన్స్ ఫిక్షన్ కథతో అట్లీ కలుపుతున్నట్లు సమాచారం. ఇద్దరు దర్శకులు పాత కాలాన్ని తీసుకుంటున్నా దాన్ని పూర్తి పురాణ సినిమాగా మాత్రం చేయడం లేదు. 'వారణాసి'లో రామాయణం, టైమ్ ట్రావెల్, ప్రకృతి విపత్తులు, ప్రపంచ ప్రయాణం అన్నీ ఒకే కథలో ఉన్నాయి. 'రాకా'లో పురాణ కాలం, ట్రైబల్ సెటప్‌తో పాటు కొత్త జీవులు, వేర్వేరు జాతులు కూడా ఉంటాయని టాక్. ఇక్కడ మరో తేడా కూడా ఉంది. 'వారణాసి' ఒక్క సినిమాగానే వస్తుందని రాజమౌళి ఇప్పటికే చెప్పాడు. ఎంత పెద్ద కథ అయినా రెండో భాగం ఉండదని క్లారిటీ ఇచ్చాడు. 'రాకా' మాత్రం రెండు భాగాలుగా ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. అయితే దీనిపై అట్లీ టీమ్ ఇంకా ప్రకటన చేయలేదు. ఇలా రాబోతున్న రెండు భారీ స్టార్ సినిమాల్లో పురాణాన్ని డైరెక్ట్ గా పాత కాలంలోనే వదిలేయకుండా కొత్త జానర్లతో కలుపుతున్నారు. మరి ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటాయో చూడాలి.

## ఫ్యాన్స్ కి రష్మిక గుడ్ న్యూస్.. షూటింగ్ సెట్లోకి అడుగు?



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో ఆకట్టుకుంటూనే డెడికేషన్ కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. పాత్ర ఏదైనా సరే అవలీలగా ప్రాణం పోస్తూ తనదైన శైలిలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గర్ల్ ఫ్రెండ్ గా , భార్యగా , భూతంగా, యాక్షన్ లేడీగా ఇలా ఒక్కటేమిటి ఎందులో నటించినా ఆ పాత్రకి పూర్తిస్థాయి న్యాయం చేస్తూ సినీ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా గత మూడు ఏళ్లుగా రష్మిక పట్టిందల్లా బంగారంగానే మారుతోంది. ఆమె నటించిన ప్రతి సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబడుతూ ఆమెను అందలం ఎక్కిస్తున్నాయి . ఇదిలా ఉండగా రష్మిక గత కొంతకాలంగా రెస్ట్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. తన భర్త విజయ్ దేవరకొండ తో రణబాలితో పాటు యాక్షన్ ఓరియంటెడ్ మైసా మూవీలో హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసింది . మైసా సినిమా కోసం భారీ యాక్షన్ సన్నివేశాలలో ఎలాంటి డూప్ లేకుండా నటించి గాయపడింది. జూలై నెలాఖరులో గాయపడిన ఈమె అప్పటినుంచి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ాశ్రీంశీ =ఝుం – హీరోల మోడల్‌నే ఫాలో అవుతున్న హీరోయిన్లు.. కానీ అసలు ట్విస్ట్ ఇదే! ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటూ కుటుంబ సభ్యులతో ఎంజాయ్ చేస్తూ ఇంతకాలం గడిపిన ఈమె.. ఇప్పుడు అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఇంట్లో వరలక్ష్మీ వ్రతం చేసుకుంటూ దిగిన ఫోటోలను మొదలుకొని గార్డెన్ లో పక్షులతో ఎంజాయ్ చేసిన తీరు వరకు ప్రతిదీ ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేస్తూ త్వరలోనే నేను తిరిగి షూటింగ్ సెట్ లో పాల్గొనబోతున్నాను. అయితే ఇంట్లో గడిపిన మూమెంట్స్ అన్నింటినీ కూడా మిస్ అవుతున్నాను అంటూ కొన్ని ఫోటోలు షేర్ చేసింది. మొత్తానికి అయితే రష్మిక మందన్న త్వరలో షూటింగ్ సెట్లో అడుగుపెట్టబోతోందని తెలిసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ాశ్రీంశీ =ఝుం – సంక్రాంతి సినిమాలు.. లెక్క 350 కోట్లు రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే.. తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి రణబాలి అనే సినిమా చేస్తోంది.. ఈ సినిమా సెప్టెంబర్ లో విడుదల కావాల్సి ఉండగా.. దసరా సెలవులకు కోసం ఈ సినిమాను తీసుకురాబోతున్నారు. ఈ సినిమా కూడా మరొకవైపు షూటింగ్ వేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈమె నటిస్తున్న మరో చిత్రం మైసా. ఇందులో రష్మిక మందన్న లీడ్ రోల్ పోషిస్తోంది. అలాగే ఈమె నటిస్తున్న మరో చిత్రం రాకా. అల్లు అర్జున్ హీరోగా ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా వచ్చే యేడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాలో రష్మిక మందన్న నెగిటివ్ షేడ్ వున్న పాత్రలో నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రష్మిక తిరిగి త్వరలో షూటింగ్ సెట్ లో పాల్గొనబోతున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సందీప్ పిలిచినప్పుడు వెళ్లకపోతే నేను బతికి వేస్ట్.. విజయ్ ఎమోషనల్



హైదరాబాద్‌లో జరిగిన రోమాంచకం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొని తన మనసులోని మాటలను చాలా ఎమోషనల్‌గా తెలియజేశారు. అర్జున్ రెడ్డి సినిమాతో మొదలైన తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ సందీప్ రెడ్డి వంగాతో తనకున్న బంధం ఒక డైరెక్టర్ యాక్టర్ రిలేషన్ కాదని ఒక అన్నదమ్ముల అనుబంధం కంటే గొప్పదని చెప్పాడు. ఆ సినిమా తీస్తున్నప్పుడు తమ చేతుల్లో డబ్బులు లేవని ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా సందీప్ ప్రణయ్ ప్రభాకర్ అంకుల్ వాళ్ల పొలాలు అమ్మి సినిమా తీశారని ఆ రోజుల్లో పంచుకున్న బాధలు కష్టాలను తలుచుకున్నాడు. ాశ్రీంశీ =ఝుం – మళ్లీ చిక్కుల్లో పడ్డ సమయ్ రైనా? సాధించిన విజయాల కంటే కూడా ఆ సమయంలో ఇద్దరం కలిసి గడిపిన క్షణాలనే తాను ఎక్కువగా మిస్ అవుతుంటానని విజయ్ తెలిపాడు. సందీప్ ఏ ఫంక్షన్‌కు పిలిచినా తాను వస్తానని ఒకవేళ తాను రాకపోతే తను బతికి వేస్ట్ అని వాళ్ల మీద తనకున్న ప్రేమను చాటుకున్నాడు. భద్రకాళీ పిక్చర్స్ లోగో తెరమీద పడిన ప్రతిసారి తన చెవుల్లో అర్జున్ రెడ్డి బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ వినిపిస్తుందని ఆ లోగో చూసిన ప్రతిసారి తెలుగు వాళ్లకు అర్జున్ రెడ్డి గుర్తొస్తుందని ఎమోషనల్ అయ్యాడు. హీరో సుమంత్ ప్రభాస్ గురించి మాట్లాడుతూ ఒకప్పుడు తన రౌడీ ఆఫీస్‌లో అతన్ని చూసినప్పుడే కళ్లలో ఒక ఫైర్ కనిపించిందని ఎప్పటికైనా డైరెక్టర్ లేదా హీరో అవుతాడని అనుకున్నానని చెప్పాడు. మేమ్ ఫేమస్ సినిమా ప్రమోషన్స్ కోసం ఆ తరువాత సుమంత్‌తో కలిసి దుబాయ్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకుంటూ రూమ్‌లో ఎవరూ లేకపోయినా తాను ఎప్పుడూ తోడుగా ఉంటానని సుమంత్‌కు భరోసా ఇచ్చాడు. రోమాంచకం సినిమాలోని రాధా రమణ పాటను తన తమ్ముడు ఆనంద్ దేవరకొండ ఇంట్లో లూప్‌లో పెట్టి తెగ వింటున్నాడని అతడికి ఆ పాట బాగా కనెక్ట్ అయిందని తెలిపాడు. సందీప్ ప్రణయ్ నిర్మిస్తున్న ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవ్వాలని డైరెక్టర్ వేణు వాసుకి అనంతికతో పాటు కలలు కనే ప్రతి ఒక్కరికి ఈ సినిమా సక్సెస్ ఇవ్వాలని విజయ్ మనస్ఫూర్తిగా కోరుకున్నాడు. 12 ఏళ్ల తర్వాత.. కింగ్ 100లో 'మనం' కనెక్షన్ అర్జున్ రెడ్డి టైమ్‌లో హిట్టు ఫ్లాపుల గురించి ఆలోచించకుండా ప్రాసెస్ ఎంజాయ్ చేసినట్లే సుమంత్‌ను కూడా ఈ సినిమా ప్రయాణాన్ని ఆస్వాదించమని సలహా ఇచ్చాడు. తాను కూడా ప్రస్తుతం చేస్తున్న సినిమాలను అలాగే ఎంజాయ్ చేస్తున్నానని డైరెక్టర్ శౌర్యువ్ తో సినిమా ఎప్పుడు స్టార్ట్ చేస్తానా అని ఎంతో ఎక్సయిటింగ్ గా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. యువతను ఉద్దేశించి విజయ్ ఒక మోటివేషనల్ మెసేజ్ ఇచ్చాడు. మన కళ్లలో ఆశయం గుండెల్లో కసి ఉంటే విజయం ఎప్పటికైనా సొంతం అవుతుందని నమ్మకం వ్యక్తం చేశాడు. ఆరు నెలలు పట్టొచ్చు లేదా రెండు మూడేళ్లు పట్టొచ్చు కానీ కచ్చితంగా అనుకున్నది సాధించి తీరుతామని ఎవరు ఊహించని రేంజ్‌లో సక్సెస్ కొడతారని కుర్రాళ్లకు ధైర్యం చెప్పాడు. సెప్టెంబర్ 3న థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమా అందరినీ అలరిస్తుందని నమ్మకం వ్యక్తం చేశాడు. చివరగా యాంకర్ తన జీవితంలో రోమాంచకం కలిగించిన క్షణాల గురించి అడగగా విజయ్ తనదైన స్టైల్‌లో బదులిచ్చాడు. పుట్టినప్పటి నుంచి జేబులో డబ్బులు ఉన్నా లేకపోయినా బ్లెండర్స్ ప్రైడ్ తాగినా లవ్ బ్రేకప్ అయినా అంతా రోమాంచకమే అని సరదాగా నవ్వించాడు.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Iran President Pezeshkian to Meet PM Modi at SCO Summit in Kyrgyzstan



As Preferred Source Tehran: Iranian President Masoud Pezeshkian is set to meet Prime Minister Narendra Modi during his two-day visit to Kyrgyzstan for the Shanghai Cooperation Organisation (SCO) summit and SCO Plus meeting, Iran's state-run IRNA News Agency reported on Monday. According to IRNA, Pezeshkian left Tehran for Bishkek, the capital of Kyrgyzstan, to participate in and address the SCO summit and the SCO Plus meeting.

During his visit, the Iranian President will hold bilateral meetings with several participating leaders, including PM Modi, Pakistan Prime Minister Shehbaz Sharif, and the Presidents of Kyrgyzstan, Russia and Tajikistan. Pezeshkian will also attend the official opening ceremony of the 6th World Nomad Games at the invitation of Kyrgyz President Sadyr Japarov, IRNA reported. Prior to his departure, Pezeshkian said that Iran does not seek war, but will respond with strength and determination to any aggression. He considered instability in the region to be detrimental to all countries and emphasised the need for convergence to advance economic and security goals.

"This meeting is very important and most of the leaders of the region will be present in it. In a situation where some international institutions are seeking to create a unified space in the world, this meeting is considered a symbol of the existence of diverse and independent voices in the global arena," he said. Emphasising the ancient and civilised history of the countries of the region, the President stated, "We live in a region whose destiny, history, and civilisation go back thousands of years, and we have always been in communication, coexistence, and growth with each other."

"Therefore, peace, security, economy, and civilisation have arisen from this land, and it is natural that we should strive to expand this trend in today's world," he added. Meanwhile, Prime Minister Narendra Modi arrived in Bishkek on Sunday, where he will participate in the 26th Shanghai Cooperation Organisation (SCO) Summit, marking the next leg of his two-country visit after concluding his state visit to Uzbekistan.

The Prime Minister was received at the airport by Adylbek Kasymaliev, Chairman of the Cabinet of Ministers of the Kyrgyz Republic. PM Modi is visiting Bishkek at the invitation of Kyrgyz President Sadyr Zhaparov. The 26th SCO Summit will bring together leaders of member states to deliberate on regional and international issues and ways to further strengthen cooperation within the grouping. The Prime Minister is also scheduled to hold several bilateral meetings on the sidelines of the summit.

## Gandak, Kosi River Waters Rise At Normal Rate, Admin Monitoring Situation



Select Deccan Chronicle Now Patna: Following severe flooding in Nepal and heavy rainfall in catchment areas, water levels in the Gandak and Kosi rivers have risen in Bihar.To regulate the river flow, all 36 gates of the Valmikinagar Barrage and 20 gates of the Kosi Barrage have been opened. Officials said water levels and discharge of both rivers have declined over the past 24 hours. Amid misleading reports circulating on social media, the Supaul district administration clarified that the water level of the Kosi River is rising at a normal rate and the Kosi Barrage is completely safe. The situation is being continuously monitored. In view of a possible further rise in water levels, administrations of West Champaran, East Champaran, Saran and Gopalganj districts have been put on alert. As per reports, the devastating floods in Nepal that swept through the Bhotekoshi–Trishuli corridor were triggered by a massive ice-rock avalanche in the high Himalayas, not by conventional rainfall, according to a preliminary report by Nepalese scientists.The report, commissioned by the Nepal Environment Society (NES), was released on Sunday. The study found that a huge mass of ice, rock and debris fell from around 5,200 metres in the Langtang–Lirung area of Rasuwa and entered the Lhende River. The surge then travelled downstream through the Bhotekoshi and into the Trishuli, generating a powerful debris-laden flood, My Republica reported. The disaster devastated towns and villages in northern and central Nepal on August 26. Meanwhile, the death toll from flash floods in Nepal rose to 903, authorities said on Monday, with bodies continuing to be recovered.

## Nepal Flash Flood Death Toll Rises to 903, Missing 4,247



KATHMANDU: Devastating floods near the border with China have killed at least 903 people in Nepal, while the number of missing in the country has soared to 4,247, its disaster authority said Monday, as rescue efforts entered a sixth day. Chinese state media earlier confirmed 16 dead and 546 people missing in Tibet following Wednesday's disaster, taking the overall toll to 919 dead and 4,793 missing.

Nepal's list of the missing includes 592 foreigners. It also includes 933 workers on hydropower projects along the river which the torrent crashed through, according to the National Disaster Risk Reduction and Management Authority. Nepal's disaster agency listed 3,655 missing citizens in its update on Monday morning. That includes Nuwakot district, where the missing rose sharply to 1,158, up from 115 reported on Sunday, as well as a further 562 unaccounted for in Rasuwa district. The missing includes 45 Nepali army soldiers, 38 police and armed police officers, and 19 customs and immigration officers. In India, authorities in Uttar Pradesh state said they had recovered 17 bodies from rivers flowing from Nepal, believed to be flood victims. Indian authorities are seeking to identify the bodies, and they are not included in the toll.

## Pakistan, Turkiye, Saudi Set to Hold first Meeting of Makkah Defence Pact



Islamabad: The inaugural meeting of the Strategic Political and Defence Committee established under the Makkah Joint Defence Agreement (Makkah Accord) will be held on Monday in Istanbul, Turkiye. Pakistan will be represented at the meeting by Deputy Prime Minister Mohammad Ishaq Dar, Federal Minister for Defence, Khawaja Muhammad Asif, and the Chief of Army Staff & Chief of Defence Forces, Field Marshal Syed Asim Munir, according to a statement from the Foreign Office. "Pakistan's participation in the meeting signifies Pakistan's historic bonds of friendship with the brotherly countries of Turkiye and Saudi Arabia, as well as its desire for lasting regional peace and stability," it said. The meeting will also be attended by the respective Ministers of Foreign Affairs, Ministers of Defence, as well as Chiefs of General Staff of Turkiye, and Saudi Arabia. The defence deal was signed in the Muslim holy city of Makkah earlier this month and hailed as the first concrete step toward creating a Muslim block for joint security of those countries. It has the potential to expand and already Bangladesh has shown interest in the pact. Pakistan, Saudi Arabia and Turkiye signed the 'Makkah Joint Defence Agreement' on August 7. Under the agreement, an attack against one of the countries will be treated as an attack against all of them, amid increasing security concerns in the wake of escalating tensions in West Asia.

## BJP, RSS Plotting to Cut Tribal Representation Through Delimitation: Congress




Ranchi: The Congress on Sunday alleged that the BJP and RSS were conspiring to weaken tribal representation by seeking to reduce seats reserved for them in legislatures through delimitation, and vowed to oppose any such exercise based on the 2007-08 delimitation report. Addressing the 'Adivasi Ekta Mahajutan Rally' at Ranchi's Morabadi Ground, state Congress in-charge K Raju said the party would stand with tribals in their fight to protect their political representation and rights over land, water and forests.

"The BJP tells 'adivasis' (tribals) they are forest dwellers, but our leader Rahul Gandhi clearly said you are 'moolvasi' and you have full rights over water, forest and land," he said. Raju said that Gandhi, the Leader of Opposition in Lok Sabha, had told him to convey to the gathering that the proposed delimitation was a "BJP conspiracy" aimed at reducing tribal seats in the Lok Sabha and state assemblies. All India Adivasi Congress chairman Vikrant Bhuria said the party was protesting against any move to reduce tribal representation through delimitation. "The BJP is trying to reduce our seats of representation during delimitation. We have come to protest against that through this rally," Bhuria said. He said Congress president Mallikarjun Kharge had demanded that delimitation be postponed for another 25 years so that tribal representation reflected their future population and reservation.

"All of you should always remember, as many seats as we have, that much will be our strength. They are going to reduce our power to contest elections," he claimed. Congress MP Sukhdeo Bhagat alleged that tribals had borne the brunt of displacement caused by mining, industries, large projects and dams. "Tribal land is being snatched. Now, the BJP and RSS are conspiring to silence the tribals by reducing their seats in the name of delimitation. But they will never succeed in this land of Birsa Munda. Adivasi seats will not decrease, their voice will not be suppressed," he said.

Former state minister Bandhu Tirkey said the Congress would oppose any delimitation exercise based on the 2007-08 report. "The BJP and the RSS want to reduce our seats. But we want to make it clear that if they carry out the delimitation exercise based on the 2007-08 report, we will not tolerate it. The tribals are ready to fight for their rights," he said. Tirkey also alleged that the proposed delimitation could weaken constitutional safeguards under the Fifth Schedule and provisions of the Panchayats (Extension to Scheduled Areas) Act, or PESA. He further alleged that the Centre had enacted the Mines and Minerals (Development and Regulation) Amendment Act, 2026, to take away the rights of tribal people over coal. "The Union government wants to take away coal from Jharkhand and restrict the state's power to levy taxes on mineral rights and mineral-bearing land parcels. We will not let them take even an ounce of coal. You all should also get ready to fight against it. This fight will continue until the Modi government takes back this law," Tirkey said. The former minister also alleged that Rs 1.36 lakh crore owed to Jharkhand was pending with the Centre and demanded that the BJP explain why the amount had not been released. Meanwhile, five proposals were handed over to Raju during the rally for communicating them to Gandhi, said Lakshmi Narayan Munda, convener of the rally. "The proposals include opposition to reducing ST seats in the name of delimitation, pressing the Centre to withdraw the MMDR Amendment Act, stopping illegal occupation, purchase and sale of tribal land in violation of the CNT Act, and granting a separate religious code to followers of the Sarna faith, among others," he said. Meanwhile, senior BJP leader Babulal Marandi accused the Congress of "cheating and deceiving" tribals throughout its political journey. He also alleged that the state's demography was being changed in a planned manner. "Why are the Congress, missionaries and Hemant government silent on changing demography," asked Marandi, who is the Leader of Opposition in the state assembly. He said the constitutional rights of tribals were safe under the leadership of Prime Minister Narendra Modi. Marandi appealed to tribals not to "fall into the trap" of the Congress and missionaries and said the BJP would fight any attempt to "loot" the state.

### Bhagwat's US Diversity Remarks Spark Opposition's 'Doublespeak' Charge

New Delhi: The Opposition on Sunday accused RSS chief Mohan Bhagwat of indulging in doublespeak over his remarks on diversity in the US, even as the BJP hailed him, saying he has shown the world what Hinduism actually means. Addressing events in the US, the Rashtriya Swayamsevak Sangh (RSS) chief said that unity in diversity is in Bharat's DNA, underscoring that it has to be celebrated, respected and accepted.

He also said that if any Hindu thinks that there should be no Muslims in Bharat, he will not remain a Hindu. The Congress, Trinamool Congress, Aam Aadmi Party and other opposition parties said Bhagwat should convey this to BJP leaders and outfits that "spread hatred between Hindus and Muslim". Reacting to the remarks in the US, Congress spokesperson Shama Mohamed said that Bhagwat should "stop lying" and alleged that the RSS' DNA has "hatred and communalism". Rajya Sabha MP Kapil Sibal took a swipe at Bhagwat, saying he was left wondering whether it was Congress leader Rahul Gandhi or the Sangh chief speaking. Sibal, a leading opposition voice and a senior advocate, hit out at Bhagwat, saying "you accept diversity abroad; you do not tolerate diversity at home". TMC MP Sagarika Ghose said that a "chilling duplicity" was on display and asked Bhagwat not to be "intellectually and morally dishonest". Make sure actions in India match words delivered abroad, she said.remark-sparks-opposition-backlash-1983561

